
కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ


పరీక్షలు చేయించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, పురుషోత్తమ్‌రావు


కంటి వెలుగును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మోజం ఖాన్


రహింపురాలో కంటి వెలుగును ప్రారంభించిన ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ శశికళ కృష్ణ

‘కంటి వెలుగు’లు షురూ

చార్మినార్: గౌలిపురా మిత్రా క్లబ్, శాలిబండ, సిప్లిగంజ్ తదితర ప్రాంతాల్లో గురువారం హోం శాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అర్హులైన వారందరూ ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పుస్తె శ్రీకాంత్, దీపాంకర్ పాల్ రవి, పెండ్యాల లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బాలశెట్టి ప్లే గ్రౌండ్‌లో..

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ సూచించారు. డబీర్‌పురా బాలశెట్టి ప్లే గ్రౌండ్‌లో గురువారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కంటి వెలుగులో పాల్గొన్న రోగులకు కళ్ల అద్దాలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ ఎంజీలా, డాక్టర్ తబస్సుం నౌసీన్ పాల్గొన్నారు.

విస్తృత ప్రచారం కల్పించాలి..

గోల్కొండ: కంటి వెలుగు కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అధికారులను కోరారు. గురువారం ఆయన కార్వాన్ నియోజకవర్గంలోని 6 కేంద్రాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోల్కొండ కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి స్వయంగా తాను కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎందరో పేదలు కంటి సమస్యలతో ఇబ్బందులుపడుతున్నారని అయితే ఆర్థిక స్తోమత లేక వీరంతా కంటి చూపు, ఇంకా ఇతర కంటి సంబంధమైన రుగ్మతలతో జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బందితో పేదల బస్తీల్లో కంటి వెలుగు కార్యక్రమంపై ప్రచారం చేయించి అవసరం అయితే ఉదయం, సాయంత్రం వేళల్లో బస్తీలలో కంటి వ్యాధులపై అవగాహన నిర్వహించాలని ఆయన అన్నారు. డాక్టర్ అనురాధ, కంటి వెలుగు వైద్యులు, మజ్లిస్ నాయకులున్నారు.

యాకుత్‌పురాలో..

యాకుత్‌పురా: అంధత్వ నివారణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంల్లో ప్రజలందరూ పాల్గొన్ని విజయవంతం చేయాలని యాకుత్‌పురా ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ సూచించారు. నియోజకవర్గంలోని రెయిన్‌బజార్, తలాబ్‌చంచలం, యాకుత్‌పురా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. కార్పొరేటర్లు డాక్టర్ సమీనాబేగం, అలాందార్ వాలాజాహి, ముజఫర్ హుస్సెన్, జీహెచ్‌ఎంసీ సర్కిల్–7 డీసీ అలివేలు మంగతాయారు, డబీర్‌పురా క్లస్టర్ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ అంజీలా ఆస్తేయిడ్, యూపీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ ఆయేషా ముద్దాషీర్, డాక్టర్ అఫ్సా, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ఎంతో ప్రతిష్టాత్మకమైది: ఎమ్మెల్సీ ప్రభాకర్..

నాంపల్లి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అత్యంత ప్రతిష్టాత్మక పథకాల్లో కంటి వెలుగు ఒకటని ఎమ్మెల్సీ ప్రభాకర్ అన్నారు. గురువారం చింతలబస్తీ కురుమ సంఘం కమ్యూనిటీ హాల్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యులు డాక్టర్ సంధ్య, డాక్టర్ లక్ష్మణ్, ఆప్తోమెట్రిస్ట్ నరేష్, డీఈఓ శ్రీలత, ఏఎన్‌ఎం భాగ్యలక్ష్మి, టీఆర్ఎస్ నాంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి ఆనంద్‌కుమార్‌గౌడ్, నేతలు మహ్మద్ అహ్మద్, అశ్విన్ మార్గం, మైనార్టీ విభాగం నగర ఉపాధ్యక్షుడు మహ్మద్ సర్వర్ పాల్గొన్నారు.

పన్నిపురా ప్రభుత్వ ఆస్పత్రిలో...

జియాగూడ: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్ అన్నారు. ఈ మేరకు గురువారం కార్వాన్ పన్నిపురా ప్రభుత్వ ఆస్పత్రిలో కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్వాన్ డివిజన్ అధ్యక్షుడు పట్లూరి రఘు, వివిధ విభాగాల అధ్యక్షులు బాబురావు, రాజు, నర్సింగ్ రావు, రషీద్, అంబేడ్కర్ మహిళా సంఘం నాయకురాలు మంజుల, విజయలక్ష్మి, ధరణి, ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిప్రసన్న పాల్గొన్నారు.

గౌలిపురాలో..

గౌలిపురా: కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని గౌలిపురా కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి అన్నారు. గౌలిపురా డివిజన్‌లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఉందాబజార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్–7 డిప్యూటీ కమిషనర్ అలివేలు మంగతాయారు, కంటి వెలుగు కార్యక్రమం ఇన్‌చార్జి, అలియాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ వీణా, మెడికల్ క్యాంపు ఆఫీసర్ డాక్టర్ శృతి, సూపర్‌వైజర్ దీపారాణి, సయ్యాద్, డీఈఓ అనిత, నందిని, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సంతోష్‌నగర్‌లో..

సంతోష్‌నగర్: సంతోష్‌నగర్‌లోని కళందర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని యాకుత్‌పురా ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, జీహెచ్‌ఎంసీ సర్కిల్–7 డిప్యూటీ కమిషనర్ అలివేలు మంగతాయారుతో కలిసి ప్రారంభించారు. అనంతరం చికిత్సకు వస్తున్న వారి వివరాలను తెలుసుకున్నారు. సంతోష్‌నగర్‌లో 180 మంది పేర్లను నమోదు చేసుకోగా.. 8 మందికి ఆపరేషన్లకు సిఫారసు చేశామని మాదన్నపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ అరుణ తెలిపారు.


కంటి పరీక్షలు చేయించుకుంటున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్

జోరుగా కంటివెలుగు శిబిరాలు ప్రారంభం...

అబిడ్స్: కంటి వెలుగు కార్యక్రమం జోరుగా నిర్వహించారు. మంగళ్‌హాట్, రహింపురా, జాంబాగ్, అంబేడ్కర్‌నగర్, బేగంబజార్ తదితర ప్రాంతాల్లో కంటివెలుగు పథకాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే రాజాసింగ్, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు నందకిశోర్‌వ్యాస్, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, బీఆర్ఎస్ నాయకులు ఆల పురుషోత్తమ్‌రావు, ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు పరమేశ్వరీసింగ్, ముఖేష్ సింగ్, కార్పొరేటర్లు లాల్‌సింగ్, శశికళ కృష్ణ తదితరులు పాల్గొని కంటివెలుగు శిబిరాలను ప్రారంభించారు.

కంటివెలుగు దేశానికే ఆదర్శం..

కంటివెలుగు పథకం దేశానికే ఆదర్శమని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కంటివెలుగులో పాల్గొని ఆయన ప్రసంగించారు. బస్తీలు, మురికివాడల్లో సైతం కంటివెలుగు శిబిరాలు నిర్వహించడంతో మెరుగైన కంటి వైద్యం అందరికీ లభిస్తుందని ఆయన అన్నారు.

చందులాల్ బారాదరి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో..

బహదూర్‌పురా: కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని బహదూర్‌పురా ఎమ్మెల్యే మోజం ఖాన్ అన్నారు. గురురువారం చందులాల్ బారాదరి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వెలుగులో పాల్గొన్న రోగులకు ఆయన కళ్ల అద్దాలను పంపిణీ చేశారు. ఫలక్‌నుమా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్ హుస్సేనీ పాషా, వైద్యాధికారులు పాల్గొన్నారు.


కంటి వెలుగు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ ప్రభాకర్


పన్నిపురా ప్రభుత్వ ఆస్పత్రిలో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఠాకూర్ జీవన్‌సింగ్


అద్దాలను పంపిణీ చేస్తున్న మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ


కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి


మహిళకు అద్దాలు తొడిగిస్తున్న నందకిశోర్ వ్యాస్ బిలాల్



జాంబాగ్‌లో.. బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్‌గౌడ్

క్లుప్తంగా

కవి జయరాజ్, శ్రీనివాస్‌లకు జాతీయ పురస్కారం

చార్మినార్: సిటీ కాలేజీ మఖ్దూమ్ మోహియుద్దీన్ జాతీయ పురస్కారానికి ప్రముఖ ప్రజాకవి జయరాజ్, ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకులు, సుప్రసిద్ధ రచయిత కె.శ్రీనివాస్‌ను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్, అవార్డు కమిటీ చైర్మన్ డాక్టర్ బాల భాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. సిటీ కళాశాల పూర్వ అధ్యాపకులు, సుప్రసిద్ధ కవి మఖ్దూమ్ మోహియుద్దీన్ సాహిత్య స్ఫూర్తిని, ఆయన అందించిన ప్రగతిశీల భావ జాలాన్ని ప్రజాస్వామ్య దృక్పథాన్ని, తమ రచనలతో ప్రచారం చేస్తున్నందుకు గాను జయరాజ్, శ్రీనివాస్‌ను ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపిక చేసినట్లు డాక్టర్ బాల భాస్కర్ తెలిపారు. ఈ జాతీయ పురస్కారాన్ని 2022 సంవత్సరానికి గాను జయరాజు, 2023 సంవత్సరానికి గాను శ్రీనివాస్‌కు ఫిబ్రవరి 4న సిటీ కళాశాలలో జరిగే మఖ్దూమ్ జయంతి సభలో ప్రదానం చేయనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా, డాక్టర్ యాదయ్య, డాక్టర్ రత్న ప్రభాకర్, డాక్టర్ కోయి కోటేశ్వర్‌రావుతో కూడిన అవార్డు కమిటీ జయరాజ్, శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఈ పురస్కారానికి ఎంపిక చేసిందని ప్రిన్సిపాల్ తెలిపారు.

నవరస నటుడు శోభన్‌బాబు


పురస్కార గ్రహీతలతో గవర్నర్ దత్తాత్రేయ

గన్‌ఫౌండ్రీ: తెలుగు చలనచిత్ర పరిశ్రమలో విలక్షణ పాత్రలలో నటించి తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో శోభన్‌బాబు చెరగని ముద్ర వేసుకున్నారని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. గురువారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో వంశీ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో సినీనటుడు శోభన్‌బాబు 87వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సినీనటుడు సుమన్‌కు జీవిత సాఫల్య పురస్కారం, నిర్మాత రామ సత్యనారాయణకు శతచిత్ర నిర్మాత పురస్కారం, హీరో కృష్ణసాయికి నూతన నటుడు పురస్కారాలను అందజేశారు. అంతకు ముందు నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆహుతులను ఆకట్టుకుంది. కేంద్ర మాజీ మంత్రి సుబ్బిరామిరెడ్డి, ఎన్నారై డాక్టర్ల శ్రీనివాస్‌రెడ్డి, సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకుడు రేలంగి నర్సింహరావు, తిరుమల బ్యాంక్ చైర్మన్ చంద్రశేఖర్ ఉన్నారు.

ఉత్సాహంగా స్నాతకోత్సవం



విద్యార్థినికి పట్టా అందజేస్తున్న వైస్ చాన్స్‌లర్


విజయనగర్‌కాలనీ: జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ నాల్గవ స్నాతకోత్సవం గురువారం మాసబ్‌ట్యాంక్ యూనివర్సిటీ ప్రాంగణంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అట్టాహాసంగా నిర్వహించారు. హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్. మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై ఆరుగురికి పీహెచ్‌డీలు, 114 మందికి గోల్డ్ మెడల్‌లు, 612 మందికి ఇతర పట్టాలతో పాటు 331 పీజీ డిగ్రీలు, 4456 అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీలతో పాటు మొత్తం కలిపి 4793 పట్టాలను ప్రదాన చేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉద్యోగం కోసం వెతకాల్సిన అవసరం లేకుండా చక్కగా చదువుకుని ఉద్యోగమే మిమ్మల్ని వెతుక్కుంటూ వచ్చే విధంగా పునాదులు నిర్మించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ పుదుచెరి నుంచి ప్రత్యేక్ష ప్రసారంలో విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. డాక్టర్ ఆఫ్ ఫిలాసఫి, హోనోరిస్ కాసా, ఆర్కిటెక్చర్ కన్జర్వేషన్ రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా ప్రఖ్యాత ఆర్కిటెక్ బృందా సోమయ్యకు ప్రదానం చేయబడింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కవిత దరియానిరావు, రిజిస్ట్రార్ కొడాలి సుందర్‌కుమార్, కాలేజీ ఆఫ్ ఫైనార్ట్స్ ప్రిన్సిపాల్ గంగాధర్, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గంజాయి కొనుగోలు చేయడం లేదని కత్తితో బెదిరింపు

గౌలిపురా: గంజాయిని కొనుగోలు చేయడం లేదని ఓ వ్యక్తిని కత్తితో బెదిరించిన ఘటన భవానీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మహ్మద్ అంజద్ అలీ తెలిపిన వివరాల ప్రకారం.. భవానీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం మజ్హర్, ఆలంధార్‌లు గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని విక్రయించేందుకు ప్రయత్నించారు. స్థానికంగా ఉండే ఐజాజ్‌ను గంజాయి కొనుగోలు చేయాలని మజ్హర్, అలంధార్ కోరగా.. కొనుగోలు చేసేందుకు నిరాకరించాడు. దీంతో గంజాయి కొనుగోలు చేయడం లేదని మజ్హర్, ఆలంధార్ కత్తితో బెదిరించారు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ముస్లిం సమస్యలను పరిష్కరించేంత వరకు పోరాటం

చార్మినార్: ముస్లిం మైనార్టీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సౌత్ ఇండియా ముస్లిం పర్సన్ లా బోర్డు ప్రతినిధులు డిమాండ్ చేశారు. ముస్లిం మైనార్టీ ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వారు హెచ్చరికలు జారీ చేశారు. సౌత్ ఇండియా ముస్లిం పర్సన్ లా బోర్డు అధ్యక్షులు రాషీద్ షరీఫ్ ఆధ్వర్యంలో గురువారం పాతబస్తీ కోట్లా ఆలిజాలో బోర్డు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన ప్రతినిధుల బృందం పాల్గొంది. ఈ సమావేశానికి ఇస్లామిక్ ఇండియన్ స్కాలర్ హజ్రత్ అల్లామా సయ్యద్ సల్మాన్ హుస్సేనీ ఖిద్వాయితో పాటు సిరత్–ఉన్–నబీ చైర్మన్ మౌలానా అలీ ఖాద్రీ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు.



మాట్లాడుతున్న హజ్రత్ అల్లామా సయ్యద్ సల్మాన్ హుస్సేనీ ఖిద్వాయి

గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని ప్రకటించినప్పటికీ ఆచరణ సాధ్యం కావడం లేదన్నారు. టీఆర్ఎస్ ప్రస్తుతం బీఆర్ఎస్ మారిందని.. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం కేసీఆర్ దక్షిణ భారతదేశంలోని ముస్లింల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఘనంగా వార్షికోత్సవం

గన్‌ఫౌండ్రీ: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యావిధానం విలువలతో కూడిన విద్యావిధానంఅని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. గురువారం రవీంద్రభారతిలో ఇట్రాయిడ్ 27వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గొప్ప ఆలోచనతో నూతన విధానాన్ని తీసుకువచ్చారని, ఈ విద్యావిధానంతో సమాజంలో మంచి మార్పు వస్తుందన్నారు. దివ్యాంగులు, అనాధలకు సేవచేస్తే దేవుడికి సేవ చేసినట్లేనని తెలిపారు. 20 ఏళ్లుగా సంస్థ నిర్వాహకులు అనాధలకు, అందులకు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం విశిష్ట సేవలందిస్తున్నటువంటి పలువురికి విభూషణ్ పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐపీఎస్ అధికారి లక్ష్మీనారాయణ, పద్మశ్రీ జి.పద్మజారెడ్డి, చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు రంగరాజన్, రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ అధ్యక్షుడు మామిడి భీంరెడ్డి, సంస్థ అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సాహిత్య అభిరుచిని కలిగించాలి

గన్‌ఫౌండ్రీ: సమాజంలోని చెడు పరిస్థితులను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కవులదేనని పలువురు వక్తలు అన్నారు. గురువారం రవీంద్రభారతిలో కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో దక్షిణ భారత కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహిత శివారెడ్డి మాట్లాడుతూ.. సమాజానికి సాహిత్య రాజకీయ అభిరుచిని కలిగించడంలో కవులదే ముఖ్య పాత్ర అన్నారు. అనంతరం నమ్మకం, ఆశ అనే అంశంపై నందిని సిద్దారెడ్డి, ప్రేమ ప్రకృతి అనే అంశంపై ప్రభావర్మలతో పాటు పలువురు కవులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, కేంద్ర సాహిత్య అకాడమి కార్యదర్శి శ్రీనివాస రావు, ఎస్.రాజామోహన్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు ప్రదానం



చాంద్రాయణగుట్ట: లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయ ఫోర్‌మెన్ కమిటీ చైర్మన్ పోసాని సురేందర్‌ముదిరాజ్‌కు జాతీయ ఐక్యతా అవార్డు లభించింది. వివేకానంద జయంతి ముగింపు ఉత్సవాల సందర్భంగా బొగ్గులకుంటలోని తెలంగాన సారస్వత పరిషత్ ఆడిటోరియంలో ఆయనకు మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్, మాజీ వీసీ డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

సుల్తాన్‌బజార్: ట్రాఫిక్ నిబంధనలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్‌రాజు సూచించారు. ఈ మేరకు గురువారం జాంబాగ్‌లోని బేబీ ఫంక్షన్‌హాల్‌లో ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తేనే ప్రమాదాలు జరగకుండా ఉంటాయన్నారు. వాహనాలు నడిపేవారు తమ జాగ్రత్తతో పాటు ఇతరుల జాగ్రత్త తప్పనిసరిగా పాటించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఈస్ట్ జోన్ ఏసీపీ సంపత్‌కుమార్, ఎస్సై సుజాత, సిబ్బంది చిరంజీవి, మాజీత్ ఖాన్, దేవి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విద్యధర్, కామర్స్ శాఖ హెచ్‌ఓడీ డాక్టర్ ఎస్.మీనాక్షి పాల్గొన్నారు.

ఘనంగా వివేకానంద జయంతి ముగింపు వేడుకలు


ముగింపు వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

సుల్తాన్‌బజార్: తెలంగాణ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 160వ జయంతి ముగింపు వేడుకలను గురువారం హైదరాబాద్‌లోని అబిడ్స్ బొగ్గులకుంటలోని సారస్వత పరిషత్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ గౌరవ అధ్యక్షుడు మాజీ జస్టిస్ జి.చంద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన టీఐఎఫ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రముఖ రిటైర్డ్ జస్టిస్ నారాయణ మాట్లాడుతూ.. స్వామీజీ సందేశం, బోధనలతో రాష్ట్రంలోని యువతకు అవగాహన కల్పించేందుకు వివేకానందుని విశిష్ట ప్రసంగాలను వినిపించేందుకు ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సినీ నటుడు, నిర్మాత బీజేపీ మైనార్టీ మోర్చా కోశాధికారి షేక్ రహమతుల్లా, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెనాలి గుంటూరు జిల్లా ముమ్మనేని భానుమతి చైర్‌పర్సన్, లయన్ ప్రేమ్‌చంద్ మునోత్ జైన్, హైదరాబాద్ సౌత్ డైరెక్టర్ లయన్స్ క్లబ్, ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ మహమ్మద్ అక్తార్ అలీ, ఈ సందర్భంగా మేజర్ డి.జయసుధ చౌదరి, యువి నాగలక్ష్మీ, డాక్టర్ రవితేజ, ఎట్టా ఉదయశ్రీ మాట్లాడారు. మహిళల కోసం ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల, బేగంపేట మహిళల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కస్తూర్బా గాంధీ మహిళల కోసం పీజీ కళాశాల, మెహిదీపట్నంలోని సెయింట్ ఆన్స్ కళాశాల, ప్రగతి మహావిద్యాలయంలో డిగ్రీ, పీజీ విద్యార్థినీ విద్యార్థులు రంగులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

నర్సుల సేవలు వెలకట్టలేనివి: గవర్నర్ తమిళిసై

గన్‌ఫౌండ్రీ: నర్సుల సేవలు వెలకట్టలేని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ అన్నారు. గురువారం ఆదర్శనగర్‌లోని బిర్లా సైన్స్ సెంటర్‌లో మహిళా దక్షత సమితి ఆధ్వర్యంలో మహిళా దక్షత సమితి బన్సీలాల్ మలాని నర్సింగ్ కళాశాలకు చెందిన బీఎస్సీ నర్సింగ్ మొదటి బ్యాచ్ విద్యార్థుల స్నాతకోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ.. నర్సులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని అప్పుడే 10 మందికి సేవలు చేయగలుగుతారని తెలిపారు. ప్రతిఒక్కరూ తమ జీవితంలో యోగాను ఒక దిన చర్యగా చేసుకోవాలని సూచించారు. అనంతరం పలువురికి పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి వినోద్ అగర్వాల్, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సచిన్, విద్యాసంస్థల ట్రస్టీ కృష్ణకుమార్ మలాని, అధ్యక్షురాలు డాక్టర్ సరోజా బజాజ్, కార్యదర్శి అరుణామలాని తదితరులు పాల్గొన్నారు.


స్నాతకోత్సవ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందర రాజన్

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

గోల్కొండ: ప్రైవేటు కంపెనీల వారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడానికి ముందుకు రావడం హర్షనీయమని బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి టి. జీవన్‌సింగ్ అన్నారు. గురువారం ఆయన కార్వాన్ జాఫర్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో పెగా సిస్టమ్స్ ఇండియా అండ్ ఇంటర్నేషనల్ కార్పొరేట్‌ల లీడ్ కౌన్సిల్ ధరణికోట సుయోద్‌తో కలిసి స్మార్ట్ క్లాస్‌రూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ధరణికోట సుదర్శన్ మాట్లాడుతూ.. విద్యార్థులకు అత్యాధునిక సాంకేతికతను అందించడమే పెగా టీచ్ ఫర్ చేంజ్ స్మార్ట్ క్లాస్‌రూం ధ్యేయమన్నారు. దీనివల్ల ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు భాషానైపుణ్యాలు అబ్బుతాయన్నారు. ఇందులో భాగంగా స్మార్ట్ క్లాస్‌రూంలో ఎల్‌ఈడీ టీవి, లోలయింగ్ టేబుల్స్, కార్పెట్లు ఏర్పాటు చేస్తామన్నారు. పెగా సిస్టమ్స్ ధరణికోట సుయోద్ మాట్లాడుతూ.. అండర్ ప్రివిలేజ్ పిల్లలకు ద పెగా టీచ్ ఫర్ చేంజ్ స్మార్ట్ క్లాస్ రూం ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ప్రతినిధి చైతన్య తదితరులున్నారు.


స్మార్ట్ క్లాస్ రూం ప్రారంభంలో పాల్గొన్న జీవన్ సింగ్